# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 08 ఆగష్టు 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 11

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## బంగ్లాలో ఆగని హింసాకాండ

# రూ.400 కోట్ల పెట్టుబడులు

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది.

- జీనోమ్ వ్యాలీలోని వివింట్ ఫార్మా కేంద్రం విస్తరణ
- 1,000 మందికి ఉద్యోగావకాశాలు
- సీఎం రేవంత్‌రెడ్డితో చర్చల అనంతరం
- సంస్థ ప్రతినిధుల ప్రకటన
- ఫార్మా గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం
- నెలకొల్పనున్న 'కార్నింగ్ ఇన్‌కార్పొరేటెడ్'



హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 'వివింట్' ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. దీంతో దాదాపు 1,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి సంస్థ ప్రతినిధులు కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీకి సంబంధించిన 'పరిశోధన, అభివృద్ధి కేంద్రం' ఉంది. సుమారు రూ.70 కోట్లతో నెలకొల్పిన ఈ కేంద్రంలో సదుపాయాలు కల్పించడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. పరిశోధన, ఆవిష్కరణ కేంద్రంతో పాటు తయారీ యూనిట్, మౌలిక సదుపాయాల కల్పనకు జీనోమ్ వ్యాలీలో 5.5 ఎకరాలు కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా సంస్థ ముందుకు రావటం హర్షణీయం. లైఫ్‌సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అవసరమైన రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది" అని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "మా ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో కొత్త సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. వివింట్ ఫార్మా కొత్త తయారీ కేంద్రం ఏర్పాటు.. తెలంగాణలో లైఫ్‌సైన్సెస్ రంగం వృద్ధికి దోహదపడుతుంది" అని అన్నారు. ఈ సంస్థ ప్రధానంగా ఆంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యంత నాణ్యమైన ఇంజెక్టబుల్స్, ఔషధాలను ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అధునాతన తయారీ సామర్థ్యాలతో ఫార్మాసూటికల్ ఉత్పత్తులను అందిస్తుంది.

తెలంగాణలో ఫార్మా గ్లాస్ ట్యూబ్‌ల తయారీ కేంద్రం

ప్రపంచంలో పేరొందిన 'కార్నింగ్ ఇన్‌కార్పొరేటెడ్' సంస్థ తెలంగాణలో కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి ముందుకొచ్చింది. నైపుణ్యాలతో పాటు పరిశ్రమల్లో సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు.. 'ఎమర్జింగ్ ఇన్నోవేషన్' గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రొనాల్డ్ వర్క్లీరన్ ఆధ్వర్యంలోని కార్నింగ్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు.

## రైతుల ఆత్మహత్యలు బాధాకరం: హరీష్ రావు



**హైదరాబాద్:** ఖమ్మం జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం దురదృష్టకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాకు చెందిన రైతు ఏలేటి వెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన వెంకట్‌రెడ్డి మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించడం ప్రజాపాలనపై రైతులు కోల్పోతున్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. ఇటీవలే ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలంలో జరిగిన రైతు ఆత్మహత్య ఘటన మరువక ముందే మరో రైతు మరణించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు.

రైతులు అధైర్యపడవద్దని.. ఏమైనా సమస్యలుంటే పోరాడి పరిష్కరించుకుందామని తెలిపారు. చావు సమస్య పరిష్కారానికి మార్గం కాదని అన్నారు.


2లో


2లో..

## వినేశ్ ఫొగట్‌పై అనర్హత

- నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే
- ఓదారుస్తూ ప్రధాని మోడీ ప్రకటన
- పిటి ఉషతో కారణాలపై ఆరా

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

- మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
- ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం
- పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు.


2లో..

## భద్రాచలంలో రెండ్రోజులుగా భారీ వర్షం

- నీట మునిగిన
- రామాలయ ప్రాంతం
- అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

## 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

- సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- వైరాలో లక్షమంది రైతులతో భారీ బహిరంగ సభ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- ఉత్తమ్ సారథ్యంలో కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు


2లో



**కాంగ్రెస్ రాకతో కష్టాలు తప్పడం లేదు**

**చేనేత దినోత్సవం సందర్భంగా కెటిఆర్ ఆవేదన**

## చేనేతకు మళ్లీ గడ్డు రోజులు

**హైదరాబాద్:** నరాలను పోగులుగా చేసి.. తమ రక్తాన్ని రంగులుగా వేసి.. గుండెలను కండెలుగా మార్చి.. చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. పేగులను వస్త్రాలుగా అందించి.. మనిషికి నాగరికతను అద్దిన.. చేనేత కార్మికులందరికీ.. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాలపాటు దగాపడ్డ చేనేతరంగానికి బీఆర్ఎస్ పదేళ్ల ప్రగతి ప్రస్థానం..దేశ చరిత్రలోనే ఓ స్వర్ణయుగం అని పేర్కొన్నారు.నేత కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు.. మగ్గానికి మంచిరోజులు తెచ్చిన దార్శనికుడు.. వినూత్న పథకాలకు శ్రీకారంచుట్టిన పాలకుడు.. మన కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. సమైక్యరాష్ట్రంలో ఆరేళ్ల బ్జడెట్ రూ.600 కోట్లే.. బీఆర్ఎస్ పాలనలో ఏడాదికి రూ.1200 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోనే నేతన్నలకు గుర్తింపు, గౌరవం దక్కిందని.. ఎన్నో విప్లవాత్మక పథకాలకు చిరునామా మన తెలంగాణ అని తెలిపారు.దేశంలోనే తొలిసారి 50 శాతం సబ్సిడీతో చేనేత మిత్ర తీసుకొచ్చామని.. నేతన్నకు చేయూత పేరుతో త్రిఫ్ట్ ప్రత్యేక పొదుపు పథకం అని కేటీఆర్ తెలిపారు. నేతన్నకు బీమా పేరుతో 5 లక్షల రూపాయల ధీమా, 36 వేల మంది నేతన్నల కుటుంబాలకు కొండంత అండ అందించామని చెప్పారు. 10,150 మంది చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రూ.29 కోట్ల రుణాల మాఫీ , చేనేత కళాకారులకు ఆసరా పెన్షన్ తో ఆపన్న హస్తం..

ఇలా పద్మశాలీల ఆత్మగౌరవం పెంచే చారిత్రక నిర్ణయాలనేకం ఉన్నాయని తెలిపారు.

## నిండుకుండలా సాగర్ జలాశయం

### 22 గేట్లు ఎత్తి కొనసాగిస్తున్న నీటి విడుదల



**నాగార్జునసాగర్:** శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో సాగర్ డ్యామ్ 22 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 584.50 అడుగులకు చేరుకుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 295.99 టీఎంసీల నీరు నిలువ ఉంది. మరోవైపు శ్రీశైలం జలాశయానికి కూడా వరద భారీగా కొనసాగుతోంది. జలాశయం 10 గేట్లను 12 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశంయ ఇన్ ఫ్లో 2,74,443 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఎ÷-లో 3,72,053 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 883.20 అడుగులు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 205.6627 టీఎంసీల నీరు నిలువ ఉంది. మరోవైపు సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 3,05,200 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 20,000 క్యూసెక్కులుగా ఉంది. పులిచింతలకు ఎగువ నుంచి వస్తున్న వరద 3 లక్షల 27 వేల క్యూసెక్కులు.

దాంతో విద్యుత్ ఉత్పత్తి కోసం పది వేల క్యూసెక్కుల నీటిని మళ్లించారు. పులిచింతల పూర్తి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 26.79 టీఎంసీల నీరు నిలువ ఉంది. వరద మరింత పెరగనుండటంతో పులిచింతల దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు.

వేగుచుక్క
TELUGU DAILY NEWS
తెలంగాణ




గురువారం 08 ఆగస్టు 2024

# భద్రాచలంలో రెండ్రోజులుగా భారీ వర్షం

**భద్రాద్రి కొత్తగూడెం:** ఇరిగేషన్ అధికారులపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాలయం అన్నదాన సత్రం వద్ద వరద నీరు నిలవడంపై మండిపడ్డారు. మంత్రి ఆదేశాలను గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. ఈ క్రమంలో ఉదయం నుంచి నీటిలో మునిగి వున్న రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగనట్లైంది. కాగా.. గోదావరి నీటిమట్టం 33 అడుగులు ఉండటంతో లాక్‌లను అధికారులు ఎత్తివేశారు. మళ్లీ గోదావరి ప్రవాహం 36 అడుగులకు చేరితేనే లాకులను మూసివేయనున్నారు.

కాగా.. భద్రాచలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో రామాలయం పరిసర ప్రాంతాల్లో వరద నీరు పోటెత్తింది. పట్టణంలోని వర్షపు నీరు డ్రైయినేజ్ నీరు మోటార్లతో ఎత్తిపోయక పోవడంతో వరద నీరు నిలిచిపోయింది. దేవస్థానం ఆలయం అన్నదాన సత్రంలోకి చేరిన వరద నీరు చేరింది. దీంతో అన్నదానం సత్రాన్ని మూసివేశారు. భక్తులకు పాకెట్‌ల ద్వారా అన్నదానానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. గోదావరి నది కరకట్ట స్లూయిజ్‌ల నుండి వర్షపు నీటిని పంప్ చెయ్యకపోవడంతోరామాలయ ప్రాంతం నీట మునిగింది. విషయం తెలిసిన మంత్రి తుమ్మల.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి విడుదల చేయడంతో రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగింది. మరోవైపు.. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా మందిరంలో ఈశాన్య మండపానికి బీటలు వారాయి. భారీ వర్షాల కారణంగా ఈశాన్యం మండపం కూలడానికి సిద్ధంగా ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండప అడుగుభాగం

పూర్తిగా దెబ్బతిన్నది. కింద భాగం పెచ్చులు ఊడి కింద పడటంతో తృటిలో భారీ ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అక్కడకు చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మండపాన్ని పూర్తిగా తీసివేసి పరిస్థితి చక్కదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పాటిల్ ఆదేశాలు జారీ చేసింది.

# ఉద్యోగుల సేవలు మరువలేనివి.

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్.**

**బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం.**





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 7:**

ఉద్యోగుల సేవలు మరువలేనివని జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్ అన్నారు. జిజిహెచ్ నుండి సాధారణ బదిలీ, పదోన్నతులపై వెళ్లిన వైద్యులు, కార్యాలయ ఉద్యోగులు, నర్సింగ్ ఆఫీసర్లకు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమోహన్, టిఎన్ జీవోస్ అధ్యక్షులు అలుక కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్ మాట్లాడుతూ, ఈ ఆసుపత్రి నుండి బదిలీపై పదోన్నతులపై వెళ్లిన ఉద్యోగుల సేవలు మరువలేనివని, వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని అన్నారు. పదోన్నతి పొందిన వారికి అభినందనలు తెలుపుతూ, జి జి హెచ్ కు బదిలీపై వచ్చిన వారికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జిజిహెచ్ నుండి బదిలీపై పదోన్నతి పై వెళ్లిన వైద్యులు, కార్యాలయ సిబ్బంది మరియు నర్సింగ్ ఆఫీసర్లను డాక్టర్ ప్రతిమరాజ్, ఆసుపత్రి సిబ్బంది శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీపై, పదోన్నతి పై వెళ్లిన ఉద్యోగులు మాట్లాడుతూ, ఆసుపత్రితో ఉన్న అనుబంధం మరువలేనిదని, ఇక్కడ విధి నిర్వహణలో ఎన్నో అనుభవాలు నేర్చుకున్నామని అన్నారు. జిజిహెచ్ ను విడిచి వెళుతున్నందుకు ఒక ప్రక్క బాధగా ఉన్న, మరొకపక్క విధి నిర్వహణ బాధ్యత తప్పదని తమ బాధను వ్యక్తపరిచారు.

# జిల్లాలో డ్రగ్స్ ను అరికట్టాలి.

**- పిడిఎస్ యూ, పివైఎల్ వినతి.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 7**

జిల్లాలో డ్రగ్స్, ఇతర మార్గద్రవ్యాలను అరికట్టాలని విద్యార్థి, యువజన సంఘం నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం లు కోరారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ డిసిపి కోటేశ్వరరావు కు విద్యార్థి, యువజన సంఘల ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో పక్క రాష్ట్రాల నుండి డ్రగ్స్, గంజాయి, ఇతర మారక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయని, జిల్లా లో విద్యార్థులు యువత డ్రగ్స్ కి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. రైల్వే స్టేషన్ బస్టాండ్ అడ్డలుగా మార్చుకొని కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుందని, హాస్టల్ విద్యార్థులు కూడా వాటికి బానిస అవుతున్న పరిస్థితి జిల్లాలో ఉందని అన్నారు. పండుగల నేపథ్యంలో విపరీతంగా డ్రగ్స్ సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయని, రాత్రి వేళల్లో పీకేటింగ్ పెంచాలని, జిల్లా సరిహద్దులలో తనిఖీలు విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు బండమీద నర్సయ్య, భాస్కర్ , మనోజ్, పిడిఎస్ యూ జిల్లా నాయకులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వినేశ్ ఫొగట్‌పై అనర్హత

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రిఫైనల్‌లో వినేశ్ తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసు కున్నాయి. ఫైనల్ పోరులో పసిడి పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసానిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని.. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం.

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా



**ఆదిలాబాద్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు.

నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు.

కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

**హైదరాబాద్:** ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని జలసౌధలో అధికారులతో కలిసి ఆయన నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ను ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ,సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు ముఖ్యమంత్రి చేరుకుంటారని ఉత్తమ్ తెలిపారు. అక్కడే భోజనాలు చేసి వైరాలో జరగనున్న భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారని అన్నారు. అంతకుముందే సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను రేవంత్ ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం రైతుల కల త్వరలో నెరవేరబోతోందని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్టు 15న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను జాతికి అంకితం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వైరాలో లక్ష మంది



రైతులతో బహిరంగ నిర్వహిస్తామని తెలిపారు. సభా స్థలాన్ని ఖమ్మం కలెక్టర్ ముజ్మమిల్‌ఖాన్, ఖమ్మం సీపీ సునీల్‌దత్ తదితరులతో కలిసి ఆయన ఇటీవల పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు చరిత్రలోనే తొలిసారిగా ఆగస్టు 5న సాగర్ జలాలను విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కవైపు కృష్ణా జలాలు, మరోవైపు గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ సహా ఖమ్మం జిల్లాలో ఆగస్టు 15 నాటికి ప్రవహించ నున్నాయని తెలిపారు. అలాగే రైతు రుణమాఫీకి సంబంధించి కూడా సీఎం రేవంత్‌రెడ్డి వైరా సభలో స్పష్టమైన ప్రకటన చేస్తారని చెప్పారు.

ఆగస్టు 15న రైతు దినోత్సవంగా జరుపుకోబోతున్నామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత ప్రాంతంలో సీఎం బహిరంగ సభ నిర్వహించేందుకు ఆయన కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.


ఇదిలావుంటే తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నీటి పారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధి/గంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం, మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహణ కోసం జాతీయ ఫ్రేమ్ వర్క్‌పై పద్ధతులు, మార్గదర్శకాలను అధ్యయనం చేయడానికి, సిఫారసు చేయడానికి ఈ కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాదు.. తెలంగాణలోని రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పునరుద్ధరణ కోసం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. తెలంగాణ నీటిపారుదల రంగా అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేబినెట్ సబ్ కమిటీలో.. మంత్రులు సహా అధికారులు సభ్యులుగా ఉన్నారు. పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఐ అండ్ సీఏడీ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. నీటిపారుల రంగంపై ఈ కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి సిఫారసు చేయనుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటిపారుదల శాఖ మంత్రివర్గ ఉప సంఘం ఆగష్టు 9వ తేదీన సమావేశం కానుంది. రాష్ట్రంలోని జలాశయాలు.. వాటి పరిస్థితి, పుణరుద్ధరణ అంశాలపై పరిశీలన చేసి సిఫారసులు చేయనుంది. కేంద్ర జల వనరుల శాఖ సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు తొలి సమావేశం నిర్వహించనున్నారు.

# అసమగ్రంగా జివో 33 విడుదల

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నాడని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మెడికల్ అడ్మిషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గుడ్డెద్దు చెనులో పడ్డట్టు ఉంది. రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ఆలోచన లేకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుంది. నిన్న మెడికల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ వచ్చింది. మన తెలంగాణ విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసే విధంగా ఆ నోటిఫికేషన్‌లో నిబంధనలు ఉన్నాయి. అంటే మన పిల్లలే మనకు స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉంది. కనీసం అధ్యయనం లేకుండా ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనలు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాల మీద జరిగింది. నియామకాలకు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం మన ఆకాంక్షలను నిజం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో 60 శాతం లోకల్, 40 శాతం నాన్ లోకల్ రిజర్వేషన్లు ఉండే. 70 శాతం లోకల్, 30 శాతం నాన్‌లోకల్‌గా కూడా నింపేవారు. కానీ కేసీఆర్ శ్రద్ధ పెట్టి ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ చేసి 95 శాతం లోకల్‌కు, 5 శాతం ఓపెన్ కోటాగా నిర్ణయించారు. జీవో నంబర్ 124.. 2018లో విడుదల చేశాం. దీని వల్ల రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల్లో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా రిజర్వేషన్లు సాధించాం. గతంలో 40 శాతం మంది పక్క రాష్ట్రం నుంచి వచ్చి ఓపెన్ కోటాలో ఉద్యోగాలు పొందేవారు. కానీ కేసీఆర్ రాష్ట్రపతి, ప్రధానిని కలిసి 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా సవరణలు చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. విద్యాలయాల్లో ప్రవేశాల విషయంలో కూడా మనం సవరణలు చేసుకోవాల్సి ఉండే. కానీ స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో పదేండ్ల పాటు పాత పద్ధతి యథావిధిగా కొనసాగుతుందని చెప్పారు. అంటే 15 శాతం ఓపెన్ కోటా ఉందో.. ఆంధ్రాలో తెలంగాణ విద్యార్థులు, తెలంగాణలో ఆంధ్రా విద్యార్థులు 15 శాతం ఓపెన్ కోటాలో వెళ్లొచ్చని రాష్ట్ర విభజన చట్టంలో చెప్పారు. కాబట్టి మార్చులేకపోయాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. డాక్టర్ కావాలని చాలా మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు కలలు కంటుంటారు. ఆ విధంగా చదివిస్తారు. అలాంటి పిల్లల భవిష్యత్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. 2014కు ముందు తెలంగాణలో మొత్తం 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే.. కేసీఆర్ వచ్చాక ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను 9వేలకు పెంచారు. ఈ ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. పెంచిన సీట్లు తెలంగాణ బిడ్డలకు దక్కేలా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. తెలంగాణలో 2014లో 20 మెడికల్ కాలేజీల్లో 2850 సీట్లు ఉండే. ఈ సీట్లలో 280 సీట్లు ఓపెన్ కోటాలో ఉండే. కానీ మేం బాగా ఆలోచించి తెలంగాణ వచ్చిన తర్వాత 20గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్యను 30 మెడికల్ కాలేజీలకు తీసుకెళ్లాం.

తెలంగాణ వచ్చిన నాటికి ఉన్న కాలేజీల్లో 15 శాతం ఓపెన్ కోటా పెడుతాం. మేం పెట్టిన కాలేజీల్లో మాత్రం ఓపెన్ కోటా ఇవ్వలేదు.. 100 శాతం మా పిల్లలకు సీట్లు ఇస్తామని చెప్పి జీవో తీసుకువచ్చాం.. దాంతో 520 సీట్లు తెలంగాణ పిల్లలకు అదనంగా దొరికాయి. గుడ్డిగా అదే జీవో ఫాలో అయితే కొత్త కాలేజీల్లో కూడా ఇతర రాష్ట్రాల వారు వచ్చేవారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న విద్యాలయాల్లో 15 శాతం కోటా ఉంటది.. కానీ తర్వాత ఏర్పడ్డ కాలేజీల్లో మా పిల్లలకు దక్కాలని జీవో సవరణ చేశాం అని హరీశ్‌రావు తెలిపారు.

ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లు ఉంటాయి. బీ కేటగిరిలో గతంలో దేశంలోని ఎక్కడి వారైనా చదివే అవకాశం ఉండేది. మేం పర్మిషన్ ఇచ్చిన కాలేజీల్లో ఇతరులు చదవడానికి వీల్లేకుండా బీ కేటగిరి సీట్లలో తెలంగాణ పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వాలని జీవో సవరించి వెసులుబాటు కల్పించాం.


వేగుచుక్క
TELUGU DAILY NEWS


# బంగ్లాలో ఆగని హింసాకాండ

ఢాకా: బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేల్ల జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృతదేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు. అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో యువ నటుడు శాంతో, దర్శకుడైన అతడి తండ్రిని అతికిరాతకంగా చంపేశారు.

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్, దోమకొండ, ఆగస్టు 7:**



జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ బుధవారం దోమకొండ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు శు భ్రంగా ఉండడం, సిబ్బంది పని తీరు, ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు ఎందుకు జరగడం లేదు అని అడుగగా, అనస్థీషియా డాక్టర్ లేనందున శస్త్ర చికిత్సలకు అంతరాయం కలుగుతుందని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ తెలుపారు. ఇట్టి అనస్థీషియా డాక్టర్ ను వెంటనే నియమించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దోమకొండ గ్రామ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల శాతం పెంచాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమనవ్యయకర్త డా.విజయలక్ష్మి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశ రక్షణ దళంలో చేరడం అభినందనీయం.

**- "సత్యశోధక్" ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఆగస్టు 7:**



భారత దేశ రక్షణదళంలో చేరుటకు యువత ముందుకు రావడం అభినందనీయమని, నేటి యువతే దేశ భవితకు పునాది అని జాతీయత భావం పెంపొందించుకుని సమాజంలో ఆదర్శ ప్రాయమైన పౌరులుగా ఎదగాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ఇటీవల భారత రక్షణ నౌకదళంలో ఉద్యోగం సాధించి శిక్షణ పూర్తిచేసుకున్న సత్య శోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి మిద్దెల నితిన్ ను బుధవారం పాఠశాలలో ప్రత్యేక జ్ఞాపికను అందించి సత్కరంచారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థి దశలో మంచి లక్ష్యంతో ఉత్తమ నడవడికను అలవరుచుకొని శ్రమిస్తే ఉన్నత స్థాయిలో స్థిరపడి సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదుగుతారన్నారు. నేటి విద్యార్థి దశ రేపటి భవిష్యత్తుకు ప్రామాణికమౌతుందని, సమాజానికి పరిచయం అయ్యే అపూర్వ ఘట్టమని, ప్రతి ఒక్కరం దేశభక్తి, జాతీయత, సేవా దృక్పథం అలవరుచుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రవీందర్, సతీష్, రాజు, సతీష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర నేసిన ఘనత చేనేతలది.

**- అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త.**




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 7**

అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర నేసిన ఘనత చేనేతలదని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, ఆనాడు భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేతని అన్నారు. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, విదేశీ వస్తువుల బహిష్కరించి స్వదేశి వస్తువుల వాడకంలో కూడా చేనేత కార్మికులు ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. అగ్గిపెట్టెల్లో పట్టే పట్టుచీరలు నేసిన ఘనత మన చేనేత కార్మికులదని, బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక నరేంద్ర మోదీ స్వదేశి వస్తుల వాడకం పై ప్రతేక దృష్టిపెట్టి వారిని ప్రోత్సాహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. చేనేత కార్మికుల త్యాగాలను, వారి శ్రమను గుర్తించిన నరేంద్రమోదీ 2015 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో భారతదేశ జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రారంభించి, భారత చేనేత లోగోను ఆవిష్కరించడంతోపాటూ ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా చేనేత అన్నల బతుకులు మారడం లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరాల పేరుతో చేనేతలకు పని కల్పిస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చేనేతలకు చేతినిండా పని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులకు తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# కండక్లర్ తొలగింపు డిపోముందు కార్మికుల ధర్నా

జనగామ: జనగామ ఆర్టీసీ డిపో ఎదుట కండక్టర్లు ఆందోళనకు దిగారు. అకారణంగా కండెక్టర్ శంకర్‌ను సస్పెండ్ చేశారంటూ విధులను బహిష్కరించారు. కండక్టర్ల నిరసనలతో ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. జనగామ బస్సులోకి ఓ గర్భిణి బస్సు ఎక్కింది. అప్పటికే బస్సు నిండిపోయి ఉండటంతో గర్భిణికి సీటు ఇవ్వాలని ఓ మహిళా ప్రయాణికురాలిని కండక్టర్ శంకర్ కోరాడు. కానీ అందుకు ఆ మహిళా ప్రయాణికురాలు నిరాకరించింది. దీంతో కండక్టర్‌కు, మహిళా ప్రయాణికురాలికి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మహిళా ప్రయాణికురాలు మధ్యలోనే దిగిపోయింది. మధ్యలోనే బస్సు దిగిన ఆ ప్రయాణికురాలు వెంటనే ఆర్టీసీ అధికారులకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఫిర్యాదు చేసింది. దీనిపై జనగామ డిపో మేనేజర్ స్వాతి స్పందించారు. ఎలాంటి విచారణ జరిపించకుండా సదరు కండక్టర్‌ను విధుల నుంచి తొలగించినట్లు మెమో జారీ చేశారు. దీనిని నిరసిస్తూ డిపో కండక్టర్లు ఆందోళకు దిగారు. కండక్టర్ శంకర్, అతని కుటుంబసభ్యులతో కలిసి జనగామ డిపో ముందు ఆర్టీసీ సిబ్బంది ధర్నాకు దిగారు.


# ఆక్రమ ఆధార్ కార్డులు సృష్టి.

**- మూడవ కల్లుడిపోలో గీతాకార్మికుల కోసం అడ్రస్‌లు మార్పులు, చేర్పులు.**

**నగరంలో నివాసం లేకున్న గీతాకార్మికులుగా గుర్తింపు.**

**ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు ఆధారాలు అందచేత.**

**ప్రభుత్వ ఉద్యోగికి సైతం సభ్యత్వం.**




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 7:**

గతంలో జిల్లాలోని బోధన్‌లో నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ సర్టిపికేట్లతో పాసుపోర్టులు పొందగా, తాజాగా నగరంలోని మూడవ కల్లుడిపోలో గీతాకార్మికులకు సభ్యత్వం కోసం ఆధార్ కార్డులలో అడ్రస్‌లు మార్పులు, చేర్పులు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆధార్‌కార్డులను మార్పులు చేసిన తర్వాత ఎక్సైజ్ అధికారులు టాఫింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ కల్లు డిపోలలో స్థానిక గీతా కార్మికులకు కాకుండా స్థానికేతరులకు సభ్యత్వం ఇవ్వడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఎక్సైజ్ నిబంధనల మేరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నగరంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని టాడిటాపర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి టాఫింగ్ టెస్ట్ నిర్వహించిన తర్వాత లైసెన్స్ అందిస్తారు. దీనితో ఇక్కడ స్థిర నివాసం లేదు, కానీ ఇక్కడ ఉన్నట్లు ఆధార్‌కార్డులలో మార్పులు చేర్పులు చేసి స్థానిక అడ్రస్‌లపై టాడిటాపర్స్‌గా లైసెన్స్‌ను పొందినట్టు ఆరోపణలు వస్తున్నాయి. నగరంలోని ఓ ప్రవేట్ స్కూల్ యాజమాని ఇంటిపై టాడిటాపర్స్‌కు చెందిన అడ్రస్‌లు పెట్టడం కోసమెరుపు. మూడవ కల్లుడిపోలో భీంగల్, సిరికొండ, ఇందల్వాయి మండలాలతోపాటు సిరిసిల్లా, నిర్మల్, నల్గొండ జిల్లాలకు చెందినవారు సభ్యత్వం కలిగి ఉన్నట్టు తెలుస్తుంది. ఇతర ప్రాంతాల్లో ఉండే వారికి ఎలా ఆధార్‌లో అడ్రస్‌లు మార్పులు చేసి ఇస్తారని ఎక్సైజ్ అధికారులకు కార్మికులు ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రాంతం తోపాటు ఇతర జిల్లాలకు చెందిన వారికి గీతాకార్మికులకు మూడవ కల్లుడిపోలో ఎలా అవకాశం కల్పిస్తారనే ప్రశ్నలు తలెత్తున్నాయి. కానీ ఈ మూడవ కల్లు డిపోలో చేరాలంటే ఎలాంటి రూల్స్‌గీల్స్ ఉండవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో గీతాకార్మికుల లైసెన్స్‌లు పొంది, ఇక్కడ సభ్యత్వం తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గీతాకార్మికులు డిమాండ్ చేస్తున్నారు. నకిలీ అడ్రస్‌లను ఆధార్‌కార్డులలో సృష్టించి లైసెన్స్‌లు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని గీతాకార్మికులు ఎక్సైజ్ అధికారులకు విన్నవించారు. మూడవ కల్లుడిపోలో ఆధార్‌కార్డులలో అడ్రస్‌లలో వచ్చిన మార్పులపై ఎక్సైజ్ అధికారులు ఎందుకు తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై నగరంకు చెందిన పలువురు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఎక్సైజ్‌కమిషనర్ శ్రీధర్, రాష్ట్ర ఎక్సైజ్ డైరెక్టర్ అజయ్‌రావు, నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డిలకు ఫిర్యాదులు చేశారు.

**సమాచారహక్కు చట్టం ద్వారా వెలుగులోకి....**

నగరంలోని మూడవ కల్లుడిపోలో స్థానికేతరులు ఉన్నారని నవంబర్ 26, 2021లో సమాచారహక్కు చట్టం ద్వారా నగరంకు చెందిన వారు వివరాలను సేకరించారు. ఈ వివరాలలో టీఎఫ్‌టీ లైసెన్స్‌లో భీంగల్ మండలంలోని గోన్‌గొప్పుల గ్రామానికి చెందిన కోత్తూరి సుదర్శన్‌రెడ్డి, కోత్తూరి అమృత్‌గౌడ్, కోత్తూరి మహేంధర్‌గౌడ్, సామల స్వామిగౌడ్, శేపూరి ప్రవీణ్‌గౌడ్, యన్. నడిపి భోజాగౌడ్, శేపూరి ధర్మగౌడ్, యం. నర్సాగౌడ్‌కు సభ్యత్వం ఉన్నట్లు ఎక్సైజ్ అధికారులు సమాచారహక్కు దరఖాస్తు చేసుకున్న వారికి వివరాలు అందించారు. దీనిలో ఒక ప్రభుత్వ ఉద్యోగికి సైతం సభ్యత్వం ఇచ్చినట్టు కార్మికులు ఆరోపిస్తున్నారు.

**పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి ఆధార్ కార్డు అదిలాబాద్ జిల్లాకు సంబంధించిన స్థానికుడిగా ఉన్న బంగ్లా లక్ష్మణ్ గౌడ్ ఆధార్ కార్డు స్కూల్ యజమాని ఇంటి అడ్రస్ పై ఉన్న నిర్మల్ జిల్లా వాసి ఆధార్ కార్డు నల్లగొండ జిల్లా వాసి ఆధార్ కార్డు**

# సరైన శిక్షణ అందిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారు.

**- ఐఎంఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ వోజ్జల సురేష్ కుమార్.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 7**






వికలాంగులకు సరైన శిక్షణ అందిస్తే భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని ఐఎంఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ వోజ్జల సురేష్ కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో మినిస్టర్ ఆఫ్ సోషల్ జస్టిస్ మరియు ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ప్రోద్భలంతో మానసిక దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, సీనియర్ వైద్యనిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ వోజ్జల సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, తమ పిల్లల భవిష్యత్తు ఆరోగ్యం వారు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరి ప్రోత్సాహంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అయితే ముఖ్యంగా దివ్యాంగ పిల్లలు ఎదుగుదలకు వారిలో శరీర రుగ్మతలతో మానసిక స్థితి లేకపోవడానికి ముఖ్య కారణం మహిళ గర్భం దాల్చినప్పుడు మత్తు పదార్థాలు గానీ, చెడు వ్యసనాలు, సరైన పోషకాహార విలువలు గల ఆహారం తీసుకోకపోవడం వల్ల వారిలో ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల మానసిక శారీరక దృఢంగా ఎదగాలంటే సరైన పోషకాహారాలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా, అలాగే ఆశా వర్కర్ల ద్వారా ఎన్నో రకాలుగా మంచి ఆహారం అందిస్తుందన్నారు. అలా పుట్టినప్పుడు కూడా వెంటనే ఐదు సంవత్సరాల్లో నుండి ఆరు ఏడు సంవత్సరాల వరకు పిల్లల నడవడిక గమనించి సరైన వైద్యం , పోషకాహారం, ప్రోత్సహించినప్పుడు వారు మామూలు స్థాయికి వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని వారు చెప్పారు. ఎంతోమంది దివ్యాంగులు సైతం ఉన్నత స్థాయిలో రాణించారని తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్నేహ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవల ద్వారా ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని వారు తెలిపారు. అనంతరం న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ, ఏదైతే తల్లి గర్భం నుండి శిశువు జన్మించినప్పుడు నరాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వారికి సరైన వైద్యం అందించినట్లయితే వారు మామూలు స్థాయికి రావచ్చని చెప్పారు. అయితే ఎక్కువగా పిల్లల్లో చురుకుదనంగా ఉండడం, లేకపోతే ఒంటరిగా ఉండడం, అలాగే నరాల బలహీనతతో ఉండడం లాంటివి జరుగుతూ ఉంటాయని ఆయన తెలిపారు. అయితే ఇటువంటి పిల్లలకు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్న పక్షవాతం లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్షవాతం అనగానే భయపడాల్సిన అవసరం లేదని మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఒకప్పుడు పక్షవాతం అంటే వైద్యం అనేది లేని పరిస్థితి, తర్వాత కాలంలో కుట్లు కోత ఆపరేషన్ ద్వారా రక్తపు గడ్డలను తీసివేసి పక్షవాతం బారిన పడకుండా కాపాడడం జరిగిందన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో ఏకంగా చిన్నపాటి సూది ద్వారా రక్తపు గడ్డలను తొలగించి పక్షవాతం బారిన పడకుండా వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. నవజాత శిశు వైద్య సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ సాధన మాట్లాడుతూ, మహిళా గర్భం దాల్చిన సమయంలో తీసుకునే పౌష్టికాహారం అలాగే చెడు వ్యసనాల వల్ల పిల్లలు మానసిక రుగ్మతలకు, నరాలకు సంబంధించిన వ్యాధుల బారిన పడే ఆస్కారం ఉందని తెలిపారు. పిల్లలు అలా పుట్టారని వదిలించుకోవాలని చూడడం లేదా పట్టించుకోకుండా ఉండడం ద్వారా పిల్లలు మరింత అనారోగ్యాల బారిన పడే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఎప్పుడైతే పిల్లల్లో మనం అనారోగ్య లక్షణాలు గుర్తించినట్లయితే అందుకు అనుగుణంగా వైద్యం తీసుకున్నట్లయితే పిల్లలు మరలా మామూలు స్థాయికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. నవజాత శిశు వైద్య సూపర్ స్పెషాలిటీ వైద్యులుగా స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగ పిల్లలకు తమ విజయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తామని వారు తెలిపారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వికాస్ మాట్లాడుతూ, పిల్లలు అనారోగ్యంగా పుట్టడానికి తల్లిదండ్రులు కూడా కారకులేనని చెప్పారు.

ఎప్పుడైతే పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటామో అప్పుడు వారు ఉన్నతంగా ఎదగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి,

కార్యదర్శి ఎస్ సిద్దయ్య, కార్పొరేటర్ మీసాల సవిత శ్రీనివాస్, మ్యాజిక్ షో రంగనాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు..



# తమిళ బ్లాక్ బ్లస్టర్ సూపర్ డీలక్స్ 9న విడుదల




కోలీవుడ్‌లో ఎప్పుడో విడుదలై ఘన విజయం సాధించిన మాస్టర్ పీస్ చిత్రం.. ఇన్నాళ్ల తర్వాత తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, 'పుష్ప' ఫేమ్ ఫహద్ ఫాసిల్ , సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన మాస్టర్ పీస్ చిత్రం 'సూపర్ డీలక్స్'. ఈ సినిమా తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడీ మూవీ ఆగస్ట్ 9న తెలుగులో గ్రాండ్ రిలీజ్ సిద్ధమైంది. విజయ్ సేతుపతిలోని విలక్షణతను చాటిన ఈ సినిమా తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. ఆయన చేసిన పాత్రకుగానూ ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను, క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమా ఇప్పుడు తెలుగులోనూ ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఆగస్ట్ 9న టాలీవుడ్‌లో పలు సినిమాలు రిలీజ్‌కు ఉన్నప్పటికీ.. 400కి పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

# వయనాడ్ బాధితులకు ప్రభాస్ అండ



2కోట్ల విరాళం ప్రకటించినట్లు టీమ్ ప్రకటన

కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.

# భారత్‌లో ప్రసారం లేకుండా..

## మరోమారు ఓటిటిలోకి అన్నపూరణి



అగ్ర కథానాయిక నయనతార ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అన్నపూరణి' నీలేశ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వివాదం తలెత్తడంతో ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ నుంచి దీనిని తొలగించిన విషయం తెలిసిందే. దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడీ చిత్రం తిరిగి ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సింప్లీ సౌత్ అనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ఆగస్టు 9 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు సంస్థ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. 'అన్నపూరణి ఈజ్ బ్యాక్. భారతదేశాన్ని మినహాయించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులకు ఆగస్టు 9 నుంచి ఇది అందుబాటులో ఉండనుందని పేర్కొంది. అయితే, ఇక్కడ రిలీజ్ చేయకపోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. నయనతార 75వ చిత్రంగా 'అన్నపూరణి' విడుదలైంది. 'ది గాడెస్ ఆఫ్ ఫుడ్' అనేది ట్యాగ్ లైన్. లేడీ ఓరియెంటెడ్ మూవీగా తెరకెక్కిన ఈ చిత్రంలో సత్యరాజ్, జై కీలక పాత్రలు పోషించారు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన అమ్మాయి.. చెఫ్‌గా ఎదగాలనే తన కలను ఎలా సాకారం చేసుకుంది? అనే కథాంశంతో దీనిని రూపొందించారు. థియేటర్లలో మిశ్రమ స్పందనలు సొంతం చేసుకొంది. జనవరి నెలలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కాగా.. ఇందులోని కొన్ని సన్నివేశాలు మత విశ్వాసాలను దెబ్బతీసేలా ఉన్నాయంటూ పలువురు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. నయనతారతోపాటు చిత్రబృందంపై ముంబయి, మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే చిత్ర నిర్మాణసంస్థ ఓటీటీ నుంచి తొలగించింది. మరోవైపు, నయనతార సైతం ఈ విషయంపై స్పందించారు. అన్నపూరణి సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంచి ఆలోచనతో రూపొందించాం. సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలియజేసేందుకు తెరకెక్కించాం. ఈ ప్రయత్నంలో మాకు తెలియకుండానే కొందరి మనసులను గాయపరిచాం. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాను ఓటీటీ వేదిక నుంచి తొలగిస్తారని ఊహించలేదు. మా చిత్రబృందం, నేను ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని అనుకోలేదు. నేను ఉద్దేశపూర్వకంగా ఇలా చేయలేదు. మీ మనోభావాలను గాయపరిచినందుకు క్షమించండి అని పేర్కొన్నారు.


# అఖిల్ అక్కినేనికి కలసిరాని కాలం



ఓ మంచి సినిమా కోసం తండ్రి నాగ్ యత్నాలు హీరోగా అఖిల్ అక్కినేనికి కలిసి రావడం లేదు. చిన్నప్పుడు చేసిన 'సిసింద్రీ', గెస్ట్ అప్పీరియెన్స్ ఇచ్చి 'మనం' మినహా.. అఖిల్‌కు చెప్పుకోవడానికి సరైన హిట్ ఇంత వరకు పడలేదనే చెప్పుకోవాలి. ఎలాగైనా అఖిల్‌కి ఓ బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని తండ్రి నాగార్జున చేయని ప్రయత్నాలు లేవు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కి, ఎన్నో అంచనాల నడుమ విడుదలైన 'ఏజెంట్' మూవీ కూడా అఖిల్‌కు సక్సెస్‌ని ఇవ్వలేకపోయింది. ఆ సినిమా వచ్చి సంవత్సరం పూర్తయినా.. ఇంత వరకు అఖిల్ తర్వాత సినిమాకు సంబంధించి ఎటువంటి ప్రకటనా రాలేదంటే.. అఖిల్ విషయంలో అక్కినేని ఫ్యామిలీ ఎంత డైలామాలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

అసలు అఖిల్ కు ఎలాంటి సినిమా పడాలి? అఖిల్‌ని ఎలా ప్రేక్షకులలో నిలబెట్టాలి? అనే ఆలోచనలో ఉన్న అక్కినేని ఫ్యామిలీ.. చివరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అఖిల్ చేయబోయే తదుపరి సినిమా కోసం.. కింగ్ నాగార్జునతో పాటు యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా రంగంలోకి దిగబోతున్నట్లుగా టాలీవుడ్‌లో టాక్ వినబడుతోంది. నాగార్జున, నాగచైతన్యలు. . అఖిల్ తదుపరి సినిమాను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి అనౌన్స్‌మెంట్ రానుందనేలా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినబడుతున్నాయి. వాస్తవానికి 'ఏజెంట్' తర్వాత అఖిల్ చేయబోయే సినిమా యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఉంటుందనేలా ఏడాది కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది కానీ.. ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళుతున్నట్లుగా అయితే ఎటువంటి అప్డేట్ ఇంత వరకు రాలేదు. ఆ ప్రాజెక్ట్ సంగతి ఏమోగానీ.. ఇప్పుడు ఓ యువ దర్శకుడు చెప్పిన స్టోరీ నచ్చటంతో అఖిల్‌తో సినిమా చేసేందుకు నాగార్జునతో పాటు, నాగ చైతన్య కూడా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. కిరణ్ అబ్బవరంతో 'వినరో భాగ్యము విష్ణు కథ' వంటి హిట్టు సినిమా తీసిన మురళీ కిషోర్ చెప్పిన కథ నచ్చడంతో.. అఖిల్ నెక్ట్స్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా ఉండబోతుందని, ఈ సినిమాకు 'లెనిన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. అంతా సెట్టయితే.. అన్నపూర్ణ స్టూడియోస్‌కు అనుబంధంగా మనం ఎంటర్‌ప్రైజెస్ అనే బ్యానర్‌లో ఈ సినిమాను నాగార్జున, చైతన్య నిర్మించాలని చూస్తున్నారని టాక్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రామ్‌చరణ్ అభిమానులకు శుభవార్త



పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్ మినహా సరైన అప్డేట్ మాత్రం ఇప్పటి వరకు మేకర్స్ నుంచి రాలేదనే చెప్పుకోవాలి. ఈ విషయంలో నిరాశలో ఉన్న ఫ్యాన్స్‌కు.. ఇకపై అప్డేట్స్ బీభత్సంగా ఉంటాయనేలా హింట్ వచ్చేసింది. అవును.. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ ఓ అధికారిక అప్డేట్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముగించుకుని డబ్బింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా.. అందుకు సంబంధించిన ఫొటోలతో మేకర్స్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దీంతో ఇప్పటి వరకు ఫ్యాన్స్‌కు ఉన్న అనుమానాలు తొలగినట్లయింది. ఇంత వరకు సినిమా షూటింగ్ ఏ స్టేజ్‌లో ఉందో తెలియందు. డిసెంబర్ రిలీజ్ అంటున్నారా? డిసెంబర్‌కి నిజంగా 'గేమ్ చేంజర్' విడుదల ఉంటుందా? అనే మెగాభిమానులకు ఈ అప్డేట్ కాస్త క్లారిటీని ఇచ్చినట్లయింది. దీంతో.. 'గేమ్ చేంజర్' ట్యాగ్‌ని వారు వైరల్ చేస్తూ.. ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చారు.విలక్షణ నటుడు ఎస్.జె. సూర్య కూడా ట్విట్టర్ వేదికగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు యమా జోరుగా జరుగుతున్నట్లుగా వెల్లడించారు. రీసెంట్‌గా హీరోయిన్ కియారా అద్వానీ పుట్టినరోజును పురస్కరించుకుని 'గేమ్ ఛేంజర్' నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చూపు తిప్పుకోవటం కష్టం అనేంత బ్యూటీగా కియారా ఈ లుక్‌లో కట్టి పడేసింది. ఇక లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బురపరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. 'గేమ్ చేంజర్' సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. క్రిస్మస్ సందర్భంగా

ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# ఆనందోబ్రహ్మకు సీక్వెల్



తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు సీక్వెల్స్‌కు, ఫ్రాంఛైజీలకు మంచి సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం తెలుగులో పలు సీక్వెల్స్ సెట్స్ మీద వున్నాయి. ఇందులో ఈ భాగంగానే తాప్సీ కథానాయికగా నటించిన విజయవంతమైన హారర్ కామెడీ థ్రిల్లర్ ఆనందో బ్రహ్మకు సీక్వెల్ రాబోతుంది. ఇంతకు ముందు ఆనందో బ్రహ్మ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాత మహి.వి.రాఘవ ఈ సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు.ప్రస్తుతం ఆనందో బ్రహ్మకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ మొదలయ్యాయి. అయితే ఈ చిత్రం మొదటిభాగంలో నటించిన కథానాయిక తాప్సీని ఒప్పించే పనిలో వున్నాడు మహి.

ఈ సీక్వెల్ కోసం ఆమెను సంప్రదించి ఒప్పించినట్లు తెలిసింది. అంతేకాదు ఈ సినిమలో ఓ యంగ్‌హీరో కూడా ముఖ్యపాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని చేయాలనే ఆలోచనలో వున్నారు దర్శక నిర్మాతలు. ఆనందో బ్రహ్మను తమిళంలో పెట్రోమాక్స్‌గా రిమేక్ చేయగా.. ఇందులో తమన్నా కథానాయికగా నటించింది.

# రాజ్‌తో రిలేషన్‌షిప్...త్వరలోనే పెళ్లి



'ధూత'వెబ్ సిరీస్‌తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన నటి ప్రియా భవానీ శంకర్ తాజాగా తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజ్ అనే వ్యక్తితో తాను దాదాపు పదేళ్ల నుంచి రిలేషన్‌లో ఉన్నానని తెలిపారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టాలని ఎప్పటినుంచో అనుకుంటున్నామని.. వచ్చే ఏడాది తప్పకుండా పెళ్లి చేసుకుంటామన్నారు. సినీ పరిశ్రమలోకి రాక ముందునుంచే రాజ్‌తో నేను ప్రేమలో ఉన్నా. మేమిద్దరం విడిపోయామంటూ ఇప్పటికే ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. వాటిని పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటివరకూ నేను చాలామంది నటులతో కలిసి వర్క్ చేశా. వారితో ఉన్న స్నేహం కారణంగా.. పుట్టినరోజు, లేదా ఏదైనా స్పెషల్ డే వచ్చినప్పుడు వారికి విషెస్ చెబుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టేదాన్ని. అలా, పెట్టడమే ఆలస్యం.. వారితో నేను రిలేషన్‌లో ఉన్నానంటూ వార్తలు వచ్చేవి. అదృష్టంకొద్దీ ఇప్పుడు ఆ తారలకు పెళ్లి కూడా అయింది అని ఆమె నవ్వుతూ చెప్పారు. చెన్నైకు చెందిన ప్రియా భవానీశంకర్.. 'మేయాద మాన్'తో నటిగా తెరంగేట్రం చేశారు.